## గురు రాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో

# ఘనంగా యోగా దినోత్సవం

..యోగాతో మనవాలికి సంపూర్ణ ఆరోగ్యం డాక్టర్ దస్తగిరి రెడ్డి.

.. గురు రాజా విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 21:** నంద్యాల మండలం సమీపంలోని బాబా నగర్ దగ్గర ఉన్న శ్రీగురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. రాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో లోని క్రీడామైదానంలో యోగా దినోత్సవం వేడుకలు పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ గురజా ఇంటర్నేషనల్ స్కూల్లోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల చేత సూర్య




నమస్కారలతోపాటు యోగ పద్ధతులకు వివరిస్తూ విద్యార్థుల చేత చేయించడం జరిగింది. శ్రీ గురురాజ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగా చేయడం ద్వారా మంచి ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగ ఆసనాలు చేసేవారిని గుర్తు చేశారు. మన భారతదేశం నుండి ప్రపంచ స్థాయికి యోగ ఎంతో ప్రాచుర్యం చెందిందని అన్నారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి చెందుతుందని తెలిపారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.

